లడ్డూ వేలంలో బైక్‌తో ఢీ

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 17: వినాయక నిమజ్జనంలో భాగంగా లడ్డూ వేలంపాట జరుగుతుండగా, వేలంలో పాల్గొన్న ఒకరిని బైక్‌తో ఢీకొట్టిన ఘటన మూడావత్ తండాలో మంగళవారం జరిగింది. స్థానికులు అందించిన వివరాల ప్రకారం.. మూడావత్‌తండాలోని వినాయక మండపం వద్ద లడ్డూ వేలంపాట జరుగుతున్న క్రమంలో, అదే తండాకు చెందిన ఓ వ్యక్తి వేలంలో పాల్గొన్న మూడావత్ కిషన్‌ను బైక్‌తో ఢీకొట్టగా తీవ్ర గాయాలయ్యాయి. ఢీకొట్టిన వ్యక్తి వర్గం, బాధితుడి వర్గం మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసులు ఇరువర్గాలను శాంతింపజేశారు. కిషన్‌ను చికిత్స కోసం ఏరియా దవాఖానకు తరలించారు.

పోస్టర్ ఆవిష్కరణ

వేములవాడ రూరల్, సెప్టెంబర్ 17: మండల విద్యాధికారి కార్యాలయంలో తెలంగాణ ఓపెన్ స్కూల్ పోస్టర్‌ను ఎంఈవో బన్నాజీ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బన్నాజీ మాట్లాడుతూ, పట్టణంలోని కృష్ణవేణి ఈ టెక్నో స్కూల్‌లో ఓపెన్ స్కూల్ కేంద్రం ఉందని, అందులో ప్రభుత్వ నిర్ణీత ఫీజుతో ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలు జరుగుతున్నాయని వివరించారు. ఇక్కడ ఓపెన్ స్కూల్ ఏఐ కోఆర్డినేటర్ మహేశ్, సీఆర్పీ నగేశ్ ఉన్నారు.

కేసీఆర్‌నగర్‌ను కలుపాడ్డు

సిరిసిల్ల రూరల్, సెప్టెంబర్ 17: తంగళ్లపల్లి మండలంలోని కేసీఆర్‌నగర్ (డబుల్ బెడ్ రూం ఇళ్ల సముదాయం) ను తమ గ్రామంలో విలీనం చేయవద్దంటూ మంగళవారం తహసీల్దార్ జయంత్‌కుమార్, ఎంపీడీవోకు మండెపల్లి గ్రామస్తులు వినతి పత్రాలు అందజేశారు. ఇక్కడ గ్రామస్తులు ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టరేట్, సెప్టెంబర్ 17: మైనారిటీలకు వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించేందుకు పలు సంస్థల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఆర్‌వీ రాధాబాయి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐటీ, ఎడ్యుకేషన్, హెల్త్, అకౌంటింగ్, కన్‌స్ట్రక్షన్, వెటర్నరీ, డైరీ, ఫ్యాషన్‌డిజైనింగ్, బ్యూటిషియన్, హార్టికల్చర్, టూరిజం, హాస్పిటాలిటీ, డ్రైవింగ్, ఎలక్ట్రానిక్స్, సెల్ఫ్ ఎంప్లాయిమెంట్‌లో వృత్తి శిక్షణ కోసం శిక్షణ సంస్థలు అక్టోబరు 4లోగా నాంపెల్లి హైదరాబాద్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాల కోసం నంబర్‌ను 9949910328 సంప్రదించాలన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOTS FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331771-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

వేములవాడ: తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి నినదిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ముస్తాబాద్: మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట నినదిస్తున్న నాయకులు

భగ్గుమన్న బీఆర్ఎస్ శ్రేణులు

- సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహ ఏర్పాటుపై ఆగ్రహం
- తెలంగాణ రాష్ట్రంతో ఆయనకు సంబధమేమిటని మండిపాటు
- వెంటనే తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుతో జిల్లా వ్యాప్తంగా తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం

సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంపై బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నారు. రాష్ట్రానికి సంబంధం లేని వ్యక్తి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం చేశారు. వెంటనే సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

ఇల్లంతకుంట: పొత్తూరులో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు

సిరిసిల్ల టౌన్, సెప్టెంబర్ 17: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం సిరిసిల్లలోని కొత్తబస్టాండ్‌లోని తెలంగాణ తల్లి చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. ఇక్కడ నాఫ్స్‌కాబ్ మాజీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

సీఎం పీఠం కాపాడుకోవడానికే వెంపర్లాట

వేములవాడ, సెప్టెంబర్ 17: ఢిల్లీ కాంగ్రెస్ పెద్దల మెప్పు కోసం.. ముఖ్యమంత్రి పీఠం కాపాడుకోవడానికే సీఎం రేవంత్‌రెడ్డి వెంపర్లడుతున్నాడని బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతికుమార్, కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్ విమర్శించారు. మంగళవారం వారు వేములవాడ పట్టణంలోని తెలంగాణచౌక్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి, మాట్లాడారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ఆనవాళ్లు చెరిపివేయడానికి రేవంత్‌రెడ్డి ప్రయత్నిస్తున్నాడని ఆరోపించారు. రాష్ట్రానికి రాజీవ్‌గాంధీకి ఉన్న సంబంధం ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక్కడ కౌన్సిలర్లు సిరిగిరి రామచందర్, మారం కుమార్, గోలి మహేశ్, జోగిని శంకర్, సెస్ మాజీ డైరెక్టర్ రామతీర్థపు రాజు, నాయకులు నీలం శేఖర్, కొండ కనకయ్య, గన్నమనేని రామారావు, వెంగళ శ్రీకాంత్ గౌడ్, కమలాకర్‌రెడ్డి, ప్రసాద్‌రావు, సత్యనారాయణరెడ్డి, అంజత్‌పాషా, ప్రేమ్‌చారి, రాంపల్లి రాంబాబు, వాసాల శ్రీనివాస్, జడల చిన్న శ్రీనివాస్, చీటి రాధాకిషన్‌రావు, పిట్టల వెంకటేశం, కాసర్ల శ్రీనివాస్, గుడిసె ఆనిల్‌కుమార్, బుచ్చిబాబు, సుద్దాల బాలయ్య, ప్రవిణ్, ఎండీ ఆసద్, ఫర్వేజ్, రఫిక్ తదితరులు ఉన్నారు.

రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలి

చందుర్తి, సెప్టెంబర్ 17: సీఎం రేవంత్‌రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం మండల పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. తక్షణమే సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడ పీఏసీఎస్ చైర్మన్లు తిప్పని శ్రీనివాస్, జలగం కిషన్‌రావు, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు ఈర్లపల్లి రాజు, నాయకులు ఏనుగుల శ్రీనివాస్, అబ్రహం, రమేశ్‌రావు, బత్తుల కమలాకర్, లింగంపల్లి కరుణాకర్, మరాటి మల్లిక్, గండ్ర లక్ష్మణరావు, గట్టు లక్ష్మీనారాయణ, మ్యాకల పరశురాములు ఉన్నారు.

గంభీరావుపేట, సెప్టెంబర్ 17: మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం మంగళవారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, నాయకులు కమ్మరి రాజారాం, గంధ్యాడపు రాజు, హన్మంతరెడ్డి, మోతె రాజిరెడ్డి, ఎడబోయిన రాజు, వెంకటియాదవ్, రామాంజగౌడ్, నాగారపు దేవేందర్, నాగరాజుగౌడ్, మీను, నర్సింగరావు, మహేశ్, దోసల శంకర్ ఉన్నారు.

రుద్రంగి, సెప్టెంబర్ 17: మండల కేంద్రంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, నాయకులతో కలిసి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దేగావత్ తిరుపతి, గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్ తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్‌రెడ్డికి ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. ఇక్కడ నాయకులు కంటె రెడ్డి, గంగం మహేశ్, మాడిశెట్టి ఆనందం, నాయిని రాజేశం, చెప్యాల గణేశ్, నాగులపెల్లి రవి, అల్లూరి గంగారెడ్డి, కాదాసు లక్ష్మణ్, తలారి నర్సయ్య, కొడగంటి శ్యాం, నరేశ్, ఆకుల గంగాధర్, గోళ్లెం నర్సింగ్, బాబా, తర్రె గంగారెడ్డి, పెద్దులు, మోహన్ ఉన్నారు.

బోయినపల్లి, సెప్టెంబర్ 17: మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పాలాభిషేకం చేశారు. విలీన దినోత్సవం సందర్భంగా బస్టాండ్‌లో పతాకావిష్కరణ చేసి, మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ ఆత్మగౌరవంతో ఆటలాడుకుంటున్నారని ఆరోపించారు. మంత్రులు, కాంగ్రెస్ నేతలు నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. ఇక్కడ మండల పార్టీ అధ్యక్షుడు కొండయ్య, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మల్లారెడ్డి, శంకర్, ఐరెడ్డి మల్లారెడ్డి ఉన్నారు.

కోనరావుపేట, సెప్టెంబర్ 17: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ నేతలు పాలాభిషేకం నిర్వహించారు. ఇక్కడ సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, పార్టీ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, సింగిల్ విం డో చైర్మన్ బండ నర్సయ్య, యువజన విభాగం మండలాధ్యక్షుడు ముప్పం జీవన్‌గౌడ్, సింగిల్ విండో వైస్ చైర్మన్లు అనుపాటి భూంరెడ్డి, కాశవేని మహేశ్ యాదవ్ ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 17: హరిదాస్‌నగర్‌లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఇక్కడ నేతలు ఉన్నారు.

ముస్తాబాద్, సెప్టెంబర్ 17: మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, నాయకులు విజయరామారావు, నర్సింహారెడ్డి, భరత్, మనోహర్, సంతోష్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, మల్లేశ్‌యాదవ్, అల్లం లక్ష్మణ్, నందన్‌రావు, నల్ల నర్సయ్య, శీలం స్వామి, రాజు, గాండ్ల సుమతి, దబ్బెట రేణుక, కుర్ర సావి త్రి, భాగ్యలక్ష్మి, తదితరులు ఉన్నారు.

వీర్నపల్లి, సెప్టెంబర్17: మండల కేంద్రంలో బీఆర్ఎస్ నేతలు తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు గుగులోత్ సురేశ్‌నాయక్, మహిళా విభాగం మండలాధ్యక్షురాలు కళ, నేతలు రవి, ప్రభాకర్, రామస్వామి, తిరుపతి ఉన్నారు.

మనోభావాలలు దెబ్బతీస్తే కాలగర్భంలో కలిసిపోయారు

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 17: తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తే కాలగర్భంలో కలిసిపోతారని జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు పేర్కొన్నారు. మంగళవారం పొత్తూరులో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల మనోభావాలు, ఆత్మగౌరవాన్ని కించపరిచే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రవర్తించడం సరికాదన్నారు. ఇక్కడ పార్టీ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహరెడ్డి, పట్నం శ్రీనివాస్, పుట్ట మధు, గుంటి అంజి, మహేశ్, మహేందర్, నాగార్జున, అనిల్, సత్తయ్య, సంతోస్, మహేశ్ ఉన్నారు.

వీర్నపల్లి: తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

గణనాథుడికి ఘన వీడ్కోలు

- జిల్లాలో రెండోరోజు నిమజ్జనోత్సవం
- సిరిసిల్లలో పట్టణంలో అంబరాన్నంటిన సంబురాలు
- అలరించిన యువకుల నృత్యాలు, మహిళల కోలాటాలు

సిరిసిల్ల టౌన్: గణనాథుడిని నిమజ్జనానికి తీసుకెళ్తున్న భక్తులు

సిరిసిల్ల టౌన్/వేములవాడ టౌన్/కోనరావుపేట/సిరిసిల్ల రూరల్, సెప్టెంబర్ 17: వాడవాడలా కొలువుదీరి.. తొమ్మిది రోజులపాటు విశేష పూజలందుకున్న బొజ్జ గణపయ్య గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. రెండో రోజూ మంగళవారం సైతం జిల్లావ్యాప్తంగా భక్తులు గణనాథుడికి ఘనమైన వీడ్కోలు పలికారు. బైబై గణేశా.. అంటూ భక్తి పారవశ్యంతో పుర వీధుల గుండా యువకుల నృత్యాలు, మహిళల కోలాటాలతో ఉత్సాహంగా ఊరేగించారు. పలు చోట్ల లడ్డూలు వేయగా, పోటీపడి మరి దక్కించుకున్నారు. సిరిసిల్ల పట్టణంలోని మానేరు వాగు బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన భారీ బాహుబలి క్రేన్ సాయంతో గణనాథులను నిమజ్జనం చేశారు. అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎస్పీ అఖిల్‌మహాజన్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు.

వేములవాడ టౌన్: పట్టణంలో గణనాథుల నిమజ్జనం

సిరిసిల్ల టౌన్: గణనాథుడిని నిమజ్జనం చేసేందుకు తీసుకువస్తున్న చిన్నారులు

సిరిసిల్ల టౌన్: నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, నాయకులు

సిరిసిల్ల టౌన్: గణనాథుడిని నిమజ్జనానికి తీసుకెళ్తున్న చిన్నారులు

వృద్ధాశ్రమంలో అన్నదానం

సిరిసిల్ల రూరల్, సెప్టెంబర్ 17: తంగళ్లపల్లి మండలం మండెపల్లి శివారులోని ప్రభుత్వ వయోవృద్ధుల ఆశ్రమంలో అన్నదానం చేశారు. సిరిసిల్లకు చెందిన పిల్లి లక్ష్మి–దేవరాజు దంపతుల జ్ఞాపకార్థం కూతురు రంజిత, సంతోష్‌గౌడ్ 26మందికి అన్నదానంతోపాటు దుస్తులు అందజేశారు. ఇక్కడ సింగం నరేందర్‌గౌడ్, గుగ్గిళ్ల అజయ్, నగునూరి రవి, అజయ్, పవన్, వెంకటేశ్, అనూష్, శ్రేయ, శ్రీవర్ధన్, తదితరులు ఉన్నారు.

విప్ పరామర్శ

రుద్రంగి, సెప్టెంబర్ 17: మండల కేంద్రానికి చెందిన గడ్డం రాజం, అన్నవేని స్వామి, నోముల రవి, చలిగంటి లక్ష్మి, బింగి సత్తవ్వ ఇటీవల మృతిచెందగా, వారి కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంగళవారం పరామర్శించారు. ఇక్కడ నాయకులు గట్ల మీనయ్య, చెలుకల తిరుపతి, ఎర్రం గంగనర్సయ్య, శ్రీనివాస్‌రెడ్డి, మనోహర్, సామ మోహన్ ఉన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

కోనరావుపేట, సెప్టెంబర్ 17: మర్తనపేట గ్రామంలో హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఎల్‌వీ ప్రసాద్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. నేత్ర వైద్య నిపుణుడు సతీశ్‌కుమార్ 80మందికి కంటి పరీక్షలు చేశారు. 25మందిని ఆపరేషన్‌కు రెఫర్ చేసినట్లు చెప్పారు.

సపాయి కార్మికుడి మృతి

ముస్తాబాద్, సెప్టెంబర్ 17: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో మీసా లక్ష్యంపతి(60) సపాయి కార్మికుడిగా విధులు నిర్వర్తించేవాడు. రోజువారీ మాదిరిగా మంగళవారం విధి నిర్వహణలో చెత్తను ట్రాక్టర్లకు ఎత్తే క్రమంలో ఒక్కసారి కుప్పకూలాడడు. సహచరులు దవాఖానకు తరలించే లోగా మృతి చెందాడు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు. తహసీల్దార్, పత్యేకాధికారి సురేశ్, సిబ్బంది తలా కొంత పోగు చేసి అంత్యక్రియలు జరిపించారు.

దిగువకు నీటి విడుదల

బోయినపల్లి, సెప్టెంబర్ 17: శ్రీ రాజరాజేశ్వర జలాశయం నుంచి దిగువకు 9,726 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్టు ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి ఎస్సారార్ ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో రావడం లేదని చెప్పారు. ప్రస్తుతం జలాశయంలో 26.09 టీఎంసీలు నిల్వ ఉన్నట్లు తెలిపారు.

'స్వచ్ఛతా హీ సేవా' పకడ్బందీగా నిర్వహించాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

కలెక్టరేట్, సెప్టెంబర్ 17: నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం జిల్లాలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమ ఫ్లెక్సీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో నిర్వహించాలని ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు, ఆర్ట్ పోటీలు నిర్వహించాలని, పారిశుధ్య నిర్వహణ, ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గ్రామాల్లో శ్రమదానం నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, దవాఖానలు, పంచాయతీ భవనాల ప్రదేశాలను శుభ్రం చేయాలని, శుక్రవారం డ్రై డే నిర్వహిస్తూ నీరు నిల్వ ఉండకుండా చూడాలని ఆదేశించారు. గాంధీ జయంతి రోజున గ్రామ సభలు ఏర్పాటు చేసి స్వచ్ఛ భారత్ దినోత్సవం నిర్వహించి పారిశుధ్య సిబ్బందిని సన్మానించాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, స్వచ్ఛభారత్ మిషన్ అధికారి సురేశ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వచ్ఛతా హీ సేవా

స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

వేములవాడ రూరల్, సెప్టెంబర్ 17: అగ్రహారం డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ శంకర్ తెలిపారు. అనంతరం కళాశాలలో ఆవరణలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శంకుతల ఆధ్వర్యంలో చెత్తా చెదారాన్ని, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. ఇక్కడ వైస్ ప్రిన్సిపాల్ లావణ్య, ఎన్ఎస్ఎస్ నోడల్ అధికారి మర్కొండ శంకుతల, అధ్యాపకులు సురేందర్, శోభారాణి, శ్రీధర్‌రావు, కృష్ణప్రసాద్, నర్సయ్య, కరుణ, మధుబాబు, అర్జున్, నర్సయ్య, తిరుపతి, గోపికృష్ణ, శర్మ, నిర్మల, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఉన్నారు.

సూక్ష్మజీవశాస్త్ర దినోత్సవం

వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

వేములవాడ రూరల్, సెప్టెంబర్ 17: శాత్రాజుపల్లి రోడ్డులోని సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో మైక్రోబయాలజీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ సూక్ష్మజీవుల దినోత్సవాన్ని జరుపుకొన్నారు. విద్యార్థులకు సూక్ష్మజీవుల ప్రాముఖ్యతను తెలియజేస్తూ వివిధ రకాల నమూనాలను ప్రదర్శించినట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస రామలింగేశ్వరశర్మ తెలిపారు. ఇక్కడ వైస్ ప్రిన్సిపాల్ లావణ్య, మైక్రోబయాలజీ విభాగాధిపతి స్వప్న, సోనియా, అధ్యాపకులు ఉన్నారు.

పోస్టల్ ఖాతాలపై అవగాహన కల్పించాలి

వేములవాడ, సెప్టెంబర్ 17: కేంద్ర పథకాలకు సంబంధించిన తపాలా పోస్టల్‌శాఖ ఖాతాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని హైదరాబాద్ రీజనల్ పోస్టుమాస్టర్ జనరల్ సుమిత అయోధ్య పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని పోస్ట్ కార్యాలయాన్ని ఆమె పరిశీలించారు. సుకన్య సమృద్ధి యోజన, భేటీ పడావో భేటీ బచావో, సేవింగ్ ఖాతాలు, ఇన్సూరెన్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆమె వెంట పోస్టు సూపరింటెండెంట్ కే శివాజీ. ఇన్‌స్పెక్టర్ వేణు, వేములవాడ బ్రాంచ్ పోస్టుమాస్టర్ రఘుమోహన్, తదితరులు ఉన్నారు.

నాయకులకు సన్మానం

వీర్నపల్లి, సెప్టెంబర్17: లాల్‌సింగ్‌తండా జగదాంబ సేవాలాల్‌లో ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు గుగులోత్ సురేశ్‌నాయక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, ఉప సర్పంచుల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు బోయిని రవి సన్మానించారు. ఇటీవల సేవాలాల్, జగదాంబ ఆలయ ప్రతిష్ఠ వేడుకలకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

మొక్కలను సంరక్షించాలి

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 17: ప్రతిఒక్కరూ నాటిన మొక్కలను బాధ్యతగా సంరక్షించాలని ఎంపీడీవో సత్తయ్య తెలిపారు. మంగళవారం పల్లె ప్రకృతి వనంలో చెట్లు నరికిన ఒకరికి వెయ్యి రూపాయల జరిమానా విధించారు. అనుమతి లేకుండా, అకారణంగా చెట్లు నరికితే చర్యలుంటాయని హెచ్చరించారు. ఇక్కడ ఎంపీవో జోగం రాజు, ఈవో ప్రవీణ్, తదితరులు ఉన్నారు.

కార్యవర్గం ఎన్నిక

కోనరావుపేట, సెప్టెంబర్ 17: ధర్మారం గ్రామంలో గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తాళ్లపల్లి శశికాంత్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా పొన్నం పరశురాములుగౌడ్, ప్రధాన కార్యదర్శిగా వెంగలి దేవయ్య, కోశాధికారిగా ఎదురుగట్ల రాజేశంగౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఉత్తమ డ్రైవర్లు, కండక్టర్లకు నగదు బహుమతి

వేములవాడ రూరల్, సెప్టెంబర్ 17: వేములవాడ ఆర్టీసీ డిపోలో మంగళవారం ప్రజాపరిపాలన కార్యక్రమంలో భాగంగా ఉత్తమ డ్రైవర్లు, కండక్టర్లకు నగదు బహుమతులను అందజేసినట్లు డిపో మేనేజర్ శ్రీనివ